క్లుప్తంగా

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

చిలకలూరిపేట: జర్నలిస్టుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. ఏపీయూడబ్ల్యూజే అనుబంధ చిలకలూరిపేట ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం పట్టణంలోని గ్రాండ్ వెంకటేష్ ఫంక్షన్ హాలు లో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం సానుకూల విధానాలను ప్రకటించిందని తెలిపారు. ఇప్పటికే చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు పూర్తయిందని, భవన నిర్మాణానికి సైతం తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఇండియన్ జర్నలిస్టు యూనియన్ స్టీరింగ్‌కమిటీ సభ్యులు అంబటి ఆంజనేయులు మాట్లాడారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా అన్నలదాసు శేషగిరిరావు, కార్యదర్శిగా షేక్ అబ్దుల్ సత్తార్, కోశాధికారిగా గాయాల వెంకట్ ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీసీ వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

నరసరావుపేట: రాష్ట్రంలో రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బీసీల ఎదుగుదలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బీసీ భవన్‌కోసం ప్రభుత్వం కలెక్టరేట్ ఎదురుగా రాజీవ్ స్వగృహ నిర్మాణాలకు వెనుకవైపున 15 సెంట్ల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేసిన 24గంటల వ్యవధిలోనే మంగళవారం ఆ స్థలంలో బీసీ భవన్ నిర్మాణానికి డీఆర్‌ఓ వినాయకం, పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్‌తో కలిసి టెంకాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ బీసీ భవన్ నిర్మాణానికి మున్సిపల్ నిధుల నుంచి రూ.50లక్షలను కేటాయిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. గత 30ఏళ్లుగా బీసీ భవన్‌కోసం ప్రయత్నిస్తున్నా ఇప్పటికి సఫలీకృతమైందన్నారు. సీనియర్ బీసీ నాయకుడు సుబ్బారావు, బీసీ నాయకులు సుబ్రమణ్యం, నాయీ, బీసీ సంక్షేమసంఘ జిల్లా అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ బి.పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: దేశంలో మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె.వి నాయకం, పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, పలువురు బీసీ నాయకులతో కలిసి పల్నాడురోడ్డులోని పూలే విగ్రహానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ణ, లింగ వివక్షకు వ్యతిరేకంగా, దళిత, గిరిజన, బహుజన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పూలే దాదాపు రెండు వందలం ఏళ్ల క్రితమే కార్యాచరణ చేపట్టారన్నారు. పూలే వంటి మహనీయుల ఆశయాలను నెరవేర్చేదిశగా రాష్ట్ర ప్రభుత్వం తన ప్రాధాన్యతాక్రమాన్ని రూపొందించుకుని అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణను అమలు చేస్తుందన్నారు. ఈసందర్భంగా బరంపేటకు చెందిన వైసాని గోపాలకృష్ణకు మూడుచక్రాల సైకిల్‌ను ఎమ్మెల్యే గోపిరెడ్డి అందజేశారు. ఎంపీపీ మూరబోయిన శ్రీనివాసరావు, ముదిరాజు, జంగం కార్పొరేషన్‌ల డైరెక్టర్లు ఈఎం స్వామి, తోట నారాయణమ్మ వీరయ్య, వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ జిల్లా సభ్యుడు వేములశివ, వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా దివ్యాంగుల విభాగ జిల్లా అధ్యక్షుడు కర్నాటి కృష్ణమూర్తి, పట్టణ బీసీసెల్ అధ్యక్షుడు అచ్చు శివకోటి పాల్గొన్నారు.



పూలే విగ్రహం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, డీఆర్‌ఓ వినాయకం, మిట్టపల్లి

దీనజన బాంధవుడు జ్యోతిరావు పూలే : ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి, రచయిత, సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం నందు మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు, సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావుపూలే అని కొనియాడారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వినుకొండలో జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ టౌన్: మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని న్యాయవాద సంఘం అధ్యక్షుడు చాగంటి వీరాంజనేయ చౌదరి పిలుపునిచ్చారు. పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని బార్ అసోసియేషన్ ప్రాంగణంలో వేడుకలను మంగళవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. సెక్రటరీ కె. హనుమంతరావు, వైస్ ప్రెసిడెంట్ మార్నెళ్ల సీతారామాంజనేయులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: దేశాన్ని పట్టిపీడిస్తున్న సామాజిక రుగ్మతలపై పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతీరావుపూలే అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జ్యోతీరావు పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి రజిని మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన కోసం పూలే ఎంతగానో కృషి చేశారని వివరించారు. మహిళాభ్యున్నతికి, బాలికా విద్య కోసం ఎంతో పాటుపడ్డారని కొనియాడారు. బాలికల కోసం 1848లోనే దేశంలోనే మొదటి బాలికా పాఠశాల ప్రారంభించి మహిళల విద్యాభ్యున్నతికి అంకురార్పణ చేశారని చెప్పారు. పూలే ఆశయ సాధన కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని వెల్లడించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పట్టణంలోని గడియారస్తంభం సెంటర్‌లో ఉన్న జ్యోతీరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విడదల గోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, వైఎస్సార్ సీపీ బీసీ విభాగం నాయకులు గుంజి వీరాంజనేయులు, రాచమంటి చింతారావు, కందుల శ్రీకాంత్, పార్టీ వివిధ విభాగాల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ తిరునాళ్ల

నాదెండ్ల: గణపవరం గ్రామంలో కొలువైయున్న గ్రామ దేవత పోలేరమ్మ తల్లి దేవాలయ వార్షిక తిరునాళ్ల మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. మధ్యాహ్నం గ్రామోత్సవం నిర్వహించారు.

ప్రత్యేక పూజల్లో మంత్రి రజిని...

పోలేరమ్మ తిరునాళ్ల సందర్భంగా అమ్మవారిని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంత్రి రజినిని కమిటీ సభ్యులు, వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శివాలయం ధర్మకర్త కెల్లంపల్లి వెంకటేశ్వరరావు అమ్మవారి చీరను బహూకరించారు. చిలకలూరిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, గణపవరం సొసైటీ చైర్మన్ కాట్రు రమేష్, లిఫ్ట్ కమిటీ చైర్మన్ బొప్పూడి రామారావు, నాయకులు విడదల గోపీ తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న మంత్రి రజిని

ఒక్కరోజే 600 హద్దురాళ్ల ఏర్పాటు

ఈపూరు: నరసరావుపేట డివిజన్‌లో రీ సర్వే వేగవంతంగా జరుగుతుందని ఆర్డీఓ శేషిరెడ్డి అన్నారు. స్టోన్స్ డే (సర్వేరాళ్ల ఏర్పాటు దినోత్సవం) సందర్భంగా మండలంలోని వనికుంట గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను ఆయన మంగళవారం పరిశీలించారు. హద్దురాళ్లను ఏర్పాటును ఆయన పర్యవేక్షించారు. వనికుంట గ్రామంలో మొత్తం 3463 హద్దురాళ్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 1900 రాళ్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. స్టోన్స్ డే సందర్భంగా మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 600 రాళ్లను హద్దులలో బిగిస్తున్నట్లు తెలిపారు. మండలం మొత్తం త్వరలో రీసర్వే పూర్తి చేసి సర్వే ప్రకారం మ్యాప్‌ల ఆధారంగా రాళ్లను ఏర్పాటు చేయించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, సర్వేయర్ చండీరాణి తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న ఆర్డీఓ శేషిరెడ్డి

మట్టి పరీక్ష - శిక్షణపై వర్క్‌షాప్

నరసరావుపేటరూరల్: జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మట్టినమూనాలు సేకరించి అందుకు అనుగుణంగా ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన పెంచాలని జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి చెప్పారు. పట్టణంలోని రోటరీక్లబ్‌లో పల్నాడు జిల్లాలోని వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయాధికారులకు, వ్యవసాయసహాయ సహాయకులకు మట్టి పరీక్ష-శిక్షణా వారం కార్యక్రమం లో భాగంగా జిల్లా స్థాయి వర్క్‌షాప్ మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐ.మురళి మాట్లాడుతూ భూసార పరీక్షల వలన రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. వాటిపై గ్రామస్థాయిలో అవగాహన పెంచాలని సూచించారు. శిక్షణా కేంద్రం అధికారి ఎం.శివకుమారి పాల్గొన్నారు.

రీసర్వే పూర్తయిన గ్రామాల్లో 10,500 హద్దురాళ్లు

యడ్లపాడు: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష కార్యక్రమంతో దశాబ్దాల భూవివాదాలకు పరిష్కారం లభించి రైతులకు మేలు జరుగుతుందని పల్నాడు జిల్లా జేసీ ఎ.శ్యామ్ ప్రసాద్ చెప్పారు. మంగళవారం యడ్లపాడు మండలాన్ని సందర్శించిన ఆయన రీసర్వే కార్యక్రమంలో భాగంగా ఉన్నవ, సొలస గ్రామాల్లో హద్దురాళ్ల ఏర్పాటు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్నాడు జిల్లావ్యాప్తంగా 10,500 సర్వే హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా, సర్వే పూర్తి చేసుకున్న పది మండలాల్లో ఇప్పటికే హద్దురాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రీసర్వే గ్రామాల్లో ఏప్రిల్ నెలాఖరు నాటికి హద్దురాళ్ల ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ ఎస్.నాగమల్లేశ్వరరావు, డీటీ శ్యామలత, మండల సర్వేయర్ రాంబాబు ఉన్నారు.

రీసర్వే పనులు పరిశీలించిన ఆర్డీఓ..

వినుకొండ(నూజెండ్ల): నూజెండ్ల మండలంలోని ములకలూరు గ్రామంలో భూముల రీసర్వే పనులు పూర్తి కావడంతో మంగళవారం హద్దురాళ్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆర్డీఓ శేషిరెడ్డి పరిశీలించి అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఇటీవల చేపట్టిన రీసర్వే పనులు పూర్తయ్యాయని, ప్రస్తుతం హద్దురాళ్లు ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో లబ్ధిదారులకు జగనన్న శాశ్వత భూ హక్కు పత్రాలను ఇవ్వడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సదరం క్యాంపులు

నరసరావుపేట: పల్నాడు జిల్లాలోని సదరం క్యాంపులు ఏపీ వైద్యవిధాన పరిషత్‌కు చెందిన ప్రభుత్వ ఆస్పత్రుల్లో వారాల వారీగా నిర్వహిస్తారని జిల్లా ప్రభుత్వ వైద్యశాలల పర్యవేక్షణాధికారి డాక్టర్ బీవీ రంగారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నరసరావుపేటలో మంగళ, శుక్రవారాల్లోను, సత్తెనపల్లిలో శుక్రవారం, చిలకలూరిపేటలో బుధవారం, పెదకూరపాడులో మంగళవారం, వినుకొండలో మంగళవారం, గురజాల, మాచర్లలో శుక్రవారాల్లో నిర్వహిస్తారన్నారు. పై తెలిపిన వారాల్లో సదరం స్లాట్స్ బుకింగ్ చేసుకొన్న వారికి చూస్తారని తెలిపారు. గతంలో వెయిటింగ్ లిస్టు వచ్చిన వారికీ వారి రిజిస్టర్డ్ మొబైల్ ఫోన్‌కి మెసేజ్ వస్తుందన్నారు. వారికి ఏ తేదీన వస్తే ఆ రోజు ఆ హాస్పిటల్ వెళ్లి సంప్రదించాలని కోరారు. పబ్లిక్ సెలవులు రోజు సదరం క్యాంపు ఉండదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.

రాష్ట్ర ప్రజల నమ్మకం జగనన్నే

'జగనన్నే మా భవిష్యత్'లో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఒకటవ వార్డు సచివాలయం పరిధిలోని 28 వవార్డులో ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు పాల్గొని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులను కలిసి ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరి నమ్మకం సీఎం వైఎస్ జగనేనన్నారు. సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలందరూ ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాలు పొందిన వారిని నేరుగా కలవటమే లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు చెప్పారు. మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్ లతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా హనుమాన్ నగర్‌లో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొని స్వయంగా వడ్డించారు. ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



వార్డులో లబ్ధిదారులలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

రొంపిచర్ల: సంక్షేమ పాలన అందించటం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని జెడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబులురెడ్డి అన్నారు. మండలంలోని మునుమాక గ్రామంలో మంగళవారం నిర్వహించిన మా నమ్మకం నువ్వేజగన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మార్కెట్‌యార్డు చైర్మన్ పచ్చవ రవీంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు.

22 బస్తాల రేషన్‌బియ్యం సీజ్

నాదెండ్ల: ఎండుగుంపాలెంలోని ఓ రేషన్ దుకాణంపై విజిలెన్స్ అధికారులు మంగళవారం దాడి చేశారు. విజిలెన్స్ అధికారులు, స్థానికులు తెలిపిన సమాచారం మేరకు 13వ నెంబరు షాపును అధికారులు తనిఖీ చేసి రికార్డుల్లో లేకుండా నిల్వ చేసిన 22 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించి సీజ్ చేశారు. సంబంధిత డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారితో పాటు ఆర్ఐ రమీజా, వీఆర్‌ఓ డి.ఆనంద్ ఉన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యాచకుడు మృతి



నాదెండ్ల: గుర్తుతెలియని వాహనం ఢీకొని చికిత్స పొందుతూ గుర్తుతెలియని యాచకుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ ఎ.భాస్కర్ తెలిపిన వివరాల మేరకు ఈ నెల 9వ తేదీ రాత్రి రైస్‌మిల్లు వద్ద భిక్షాటన చేసుకుంటూ తిరుగుతున్న వృద్ధుడిని గుర్తుతెలియని వాహనం ఢీకొంది. నరసరావుపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు సుమారు 80 ఏళ్ల వయస్సుతో ఎర్ర టీషర్టు ధరించి ఉన్నాడు. వీఆర్‌ఓ మురళీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

NARASARAOPET MUNICIPALITY, NARASARAOPET 'e' - Procurement - Tender Notice			
Tender Notice No.627/2023/E1, Dt.11-04-2023			
1	Total No of Works	4 No's. of works Nit.No.78A/2022-23 - 6th call, 148A/2022-23 - 2nd call 5A/2023-24, 6A/2023-24 Short Tender - 1st call	4 No's. of works 1A/2023-24 to 4A/2023-24 - 1st Call.
2	Total Estimate Value of Works	Rs.49,67,000/-	Rs.28,89,000/-
3	Bid document download starting date.	11-04-2023 11:00 PM	11-04-2023 11:00 PM
4	Bid document download end date.	19-04-2023 04:00 PM	26-04-2023 04:00 PM
5	Last Date & Time for receipt of Bids.	19-04-2023 05:00 PM	26-04-2023 05:00 PM
6	(Nit.No.78A/2022-23 - (GGMP-2022-23 - GVWV & VSWS Funds), 148A/2022-23 (DMFT Grant), 1A/2023-24 to 6A/2023-24 - (Municipal General Funds)		

Note: Any addendum/corrigendum/bid clarifications/time extension shall be issued on the website only. No separate press notification shall be issued. Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- Commissioner (FAC), NARASARAOPET MUNICIPALITY, NARASARAOPET.

శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానము

కంఠంరాజు కొండూరు గ్రామము, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా.

టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన

గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, కంఠంరాజుకొండూరు గ్రామములో వేంచేసియున్న శ్రీమహంకాళీ అమ్మవారి దేవస్థానము నందు 1.కొబ్బరిచెక్కల సేకరణ హక్కు, 2.గ్యాస్ పొయ్యిల నిర్వహణ హక్కు, 3.వాహనములు పార్కింగ్ రుసుములు వసూలు హక్కు, 4.వంట సామాగ్రి షామియానాలు అద్దెకిచ్చుకొను హక్కు, 5.పీరలు జాకెట్ ముక్కలు సేకరణ హక్కులు వివిధ లైసెన్సు హక్కులను ది.11.07.2023 నుండి 10.07.2024 వరకు అనగా 1 సంవత్సరము నకు మరియు చిన్న తీర్థం, పెద్ద తీర్థం ది.01.05.2023 నుండి 30-04-2024 వరకు ఒక సంవత్సర కాలమునకు లైసెన్సు పొందుటకుగాను ది.27.04.2023 గురువారం ఉదయం గం.10-30 ని.ల నుండి దేవస్థాన కార్యాలయం వద్ద దేవదాయ-ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి గారిచే టెండర్ కమ్ బహిరంగ వేలం జరుపబడును. టెండర్ షెడ్యూల్స్ ది.13-04-2023 నుండి ది.26-04-2023 వరకు సాయంత్రం 5.00 గం. వరకు రూ.500/- లు చెల్లించి టెండరు ఫారమును పొందవచ్చును. పూర్తి చేసిన టెండరు ఫారములు ది.26-04-2023 మధ్యాహ్నం 2.00 గం.లోపు స్వయముగా గానీ పోస్టల్ ద్వారా గానీ మా కార్యాలయమునకు చేరు విధముగా పంపవలెను. ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళల యందు సంప్రదించగలరు.

కంఠరాజు కొండూరు గ్రామం
తేది.11-04-2023

శ్రీ అమ్మవారి సేవలో
డి.సి.హెచ్. వెంకటరెడ్డి, కార్యనిర్వహణాధికారి


ప్రమాణ స్వీకార మహోత్సవ
శుభాకాంక్షలు
ప్రజా సేవలో తనను నమ్మిన ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ...
జిల్లా ప్రజలందరిచే ప్రేమగా “అన్న” అని పిలిపించుకునే
మనస్సున్నమంచి మనిషి
శ్రీ మర్రి రాజశేఖర్ గారు
నేడు శాసనమండలి సభ్యులు (యమ్.యల్.సి)గా
ప్రమాణ స్వీకారంచేయుచున్న శుభ సందర్భంగా
ఇవే మా హార్థిక శుభాకాంక్షలు...
r & r infratech (I) Pvt. Ltd.
Managing Director : Y.V. Ravindra Reddy


ఆత్మీయ హితునికి
అభినందన మందారం
మొక్కవోని ఆత్మవిశ్వాసం... చెక్కుచెదరని ప్రజాభిమానం... అచ్చమైన నాయకత్వ లక్షణం...
నిక్కమైన నిండైన వ్యక్తిత్వం... నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడే లక్షణం...
ప్రజలలో ఒకడుగా... ప్రజలతో ఒకడుగా నడిచేతత్వం...
పదవులకు అతీతంగా ఎదిగిన నాయకత్వ నైజం...
సోమేపల్లి రాజకీయ వారసత్వానికి అద్భుత నిదర్శనం... అన్నింటి కల నేత... కలబోత...
మన మర్రి రాజశేఖర్ గారు
పదవులు కొందరికి అలంకార ప్రాయం...
కానీ మన రాజశేఖరుడు పదవులకే శోభాయమానం...
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌ॥ శ్రీ వైయస్ జగన్మోహనరెడ్డి గారి శుభాశీస్సులతో...
నేడు మన మర్రిరాజశేఖర్ గారు శాసనమండలి సభ్యునిగా
ప్రమాణస్వీకారం చేస్తున్న ఈ శుభదినం... మనందరికి నిజమైన పర్వదినం..
భవిష్యత్తులో మన జగనన్న నాయకత్వంలో మన ప్రియతమనేత ఎన్నో... ఎన్నెన్నో ఎత్తులకు ఎదగాలని...
ప్రజాసేవలో వారి ప్రస్థానం పునీతం కావాలని మనసా! వాచా! ఆశిస్తూ! ఆకాంక్షిస్తూ!
భవదీయులు:
Prasad BOPPUDI
Chairman
Boppudi Logistics & Shipping India Pvt Ltd
Chennai 600017
గోరంట్ల రాంబాబు, వీరన్నపాలెం, బాపట్ల జిల్లా